సైనికుల్లా పనిచేద్దాం.. సంక్షేమం వివరిద్దాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి


ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

తలుపుల: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి సైనికుల్లా పనిచేద్దామని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వ్యవసాయ కార్యాలయ ఆవరణలో శనివారం ఎంపీపీ రఫినాయక్, సర్పంచ్ శ్రీలత ఆధ్వర్యంలో శనివారం గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కొండవీటి నాగభూషణం పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలతో వారు ఎంత లబ్ధి పొందారనే విషయాలను తెలియజేయాలన్నారు. టీడీపీ హయాంలో దోచుకో దాచుకో అన్నరీతిలో వ్యవహరించారన్నారు. నేడు తమ ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తోందన్నారు. తలుపుల మండలంలో కోట్లాది రూపాయలతో సుమారు 20కు పైబడి గ్రామాలకు రోడ్డు సౌకర్యం, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు, మండల కేంద్రంలో పీహెచ్‌సీ నిర్మాణాలు చేపట్టామన్నారు. సంక్షేమం, అభివృద్ధిని తెలుగుదేశం పార్టీ నాయకులు ఓర్చుకోలేకున్నారని మండిపడ్డారు. మహానేత వైఎస్సార్ హయాంలో చేపట్టిన హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని టీడీపీ హయాంలో అసలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక పనులు మొదలు పెట్టి పూర్తి చేశామన్నారు. ఈ నెలలో నీరు పారించి మండలవాసుల కల నెరవేరుస్తామన్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కొండవీటి నాగభూషణం మాట్లాడుతూ ఎక్కడా పైసా లంచం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణరెడ్డి, పయాజ్ అహమ్మద్, పురుషోత్తరెడ్డి, కుర్లి శివారెడ్డి, ఉపసర్పంచ్ డిక్‌బాబు, సర్పంచ్‌లు సుగుణమ్మ, షేక్షావలి, అనూష, మల్లికార్జున, సుదర్శన్‌రెడ్డి, టోపీరమణ, వివేకానందరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, లోకనాథరెడ్డి, మాలా పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కదులుదాం

పుట్టపర్తి అర్బన్: 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అధిక మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా క్రమశిక్షణతో పనిచేద్దామని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి రూరల్ మండల గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ దేశవ్యాప్తంగా మన్ననలు పొందుతోందన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల వ్యవస్థను సీఎం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించారన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులైన పేదలందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎవరైనా అసంతృప్తిగా ఉంటే కారణాలు తెలుసుకొని నివృత్తి చేయాలన్నారు. సమష్టిగా పని చేస్తే మళ్లీ సునాయాసంగా అధికారంలోకి రావడం తథ్యమన్నారు. టీడీపీ నాయకుల్లా ప్రజల వద్ద అబద్ధాలు చెప్పడం లేదని, చేసిన మేలు మాత్రమే ఉన్నదున్నట్లుగా చెబుతున్నామన్నారు. ఐదేళ్లలో ఒక్క పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో కొనసాగించలేక చివర్లో పసుపు కుంకుమ అంటూ ఒట్లు వేయించుకొని ఓట్లు అడిగిన నీచ సంస్కృతి టీడీపీదన్నారు. వచ్చే మార్చిలో 193 చెరువులు నింపే కార్యక్రమంలో భాగంగా గాజులపల్లి, ఎనుములవారిపల్లి వద్ద రిజర్వాయర్లు నిర్మించడానికి భూమి పూజ చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఏర్పాటు కానున్న నేషనల్ హైవేలతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం భూములకు ఎంతో విలువ వచ్చిందన్నారు. ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి, వైస్ ఎంపీపీలు హనుమంతరెడ్డి, రంగన్న, పార్టీ మండల కన్వీనర్ నరసారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ మల్లిఖార్జున, మాజీ కన్వీనర్ గంగాద్రి, డీసీసీబీ డైరెక్టర్లు ఈశ్వరరెడ్డి, ఉషారాణి, అగ్రి బోర్డు మండల చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, సర్పంచులు కామాక్షమ్మ, లత, వెంకటేషు, లీలావతి, నాయకులు వెంకటరెడ్డి, శేషాద్రిరెడ్డి, నరేష, తదితరులు పాల్గొన్నారు.

గృహసారథులే కీలకం

కొత్తచెరువు: రాబోవు ఎన్నికల్లో గృహసారథులే కీలకమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. శనివారం కొత్తచెరువులోని మార్కెట్ యార్డులో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు రాష్ట్రానికి పెద్ద దిక్కు అన్న చంద్రబాబు అవినీతికి కేరాఫ్‌గా మారారన్నారు. నేడు ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం అందుతోందని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలోనే ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి ఎవరూ లేరని, ఒక్క జగన్‌కే సాధ్యమైందన్నారు. గతంలో ప్రాతినిథ్యం వహించిన పల్లె రఘునాథ్ రెడ్డి అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. పార్టీ మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి, జెడ్పీటీసీ గంగాదేవి, సర్పంచ్‌లు రాధ, అలివేలమ్మ, నరేంద్రరెడ్డి, సచివాలయ మండల చైర్మన్ సాంబశివారెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, మటన్ శంకర, నాయకులు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు అజీజ్, టౌన్ కన్వీనర్ భాస్కర్, వాల్మీకి శంకర, అంగడి సోమశేఖర్ రెడ్డి, అంగడి సత్తి, ఉపసర్పంచ్ యుగంధర్, వెంకటరాముడు, వడ్డె శీన, షాన్‌షేట్, నారేపల్లి సంజీవరెడ్డి, జాకీర్, రఫి, వడ్డె నారాయణ, పెయింటర్ కేశవ, సుబ్బారావు, గిరి, తిప్పారెడ్డి, పోతిరెడ్డి, నాగభూషణ, ప్రకాష్, నారాయణస్వామి, ప్రభావతమ్మ తదితరులున్నారు.

మూగజీవాల రక్షణే ప్రభుత్వ ధ్యేయం

తలుపుల: మూగ జీవాల ప్రాణ రక్షణే ధ్యేయంగా డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చామని ఎమ్మెల్యే సిద్దారెడ్డి అన్నారు. స్థానిక పశువైద్యశాల ఆవరణలో ఎన్పీకుంట, గాండ్లపెంట మూడు మండలాలకు కలిపి రెండో విడత డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాన్ని ఎమ్మెల్యే శనివారం రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 108 తరహాలో మారుమూల గ్రామాల్లోకి సైతం వాహనం వస్తుందన్నారు.నియోజకవర్గ పరిశీలకులు కొండవీటి నాగభూషణం, డీఏహెచ్‌ఓ శుభదాస్, డీడీ పెంచలయ్య, ఏడీలు ప్రసన్నబాయి, రాజు, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు ఘనత జగనన్నదే

పుట్టపర్తి టౌన్: పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీలో 3 వార్డు గ్రౌండ్ ఏరియా, బ్రిడ్జి ఏరియాలో ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 90 శాతం ప్రజలు సంక్షేమ పథకాల పట్ల సంతృప్తికరంగా ఉన్నారన్నారు. రాబోవు రోజుల్లో మరింత సమర్థవంతంగా పథకాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సాయిలీల, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్‌ఏఎఫ్ బృందం



ధర్మవరం: పట్టణానికి వచ్చిన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్‌ఏఎఫ్) బృందం శనివారం సాయంత్రం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కలిసింది. నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యేను కలవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో హోమాలు


పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నిర్మల

ధర్మవరం అర్బన్: ధర్మవరం పట్టణంలోని సిద్దయ్యగుట్టలో ఉన్న అతి పురాతన లక్ష్మీనరసింహస్వామి ఆలయం పునః నిర్మాణం కోసం శనివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక హోమాలు, పూజలు చేశారు. కొండపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్‌ను కిందకు దించి కిందనున్న మండపంలో కొలువుదీర్చేందుకు హోమాలు చేశారు. పూజల్లో లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షురాలు జయశ్రీ, ఉపాధ్యక్షులు పుట్లూరు నరసింహులు, గడ్డం పార్థసారథి, మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మల, కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ స్వామివారి మూలవిరాట్‌ను ప్రధాన కలశ, ఉత్సవమూర్తుల ఆలయ ప్రవేశాన్ని గోమాత ద్వారా చేయించారు. నూతన ఆలయ పునఃనిర్మాణ పనులు శరవేగంగా చేపట్టనున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. కల్యాణ మండపం, భక్తుల తలనీలాల కోసం కళ్యాణ కట్ట, గరుత్మంతుని విగ్రహ ఏర్పాటు తదితర నిర్మాణాలు చేయనున్నామని తెలిపారు. భక్తులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సంఘం కార్యదర్శి గంజికుంట బాలగంగాధర్, కోశాధికారి కలవల మురళిధర్, డైరెక్టర్‌లు అజంతా కృష్ణ, జయప్రకాష్, పట్టణ ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మంత్రిని కలిసిన డీసీఎంఎస్ చైర్మన్


మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆయన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డితో కలిసి మంత్రికి శాలువాకప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. డీసీఎంఎస్ చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రైతులకు కావాల్సిన రసాయన ఎరువులు, మందులను రాయితీపై వెంటనే మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మేదిరెడ్డి ప్రభాకరరెడ్డి, రామాపురం సర్పంచ్ కుంటాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఏఏల సమస్యలపై వినతిపత్రం

పుట్టపర్తి అర్బన్: వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డిని ఏపీ గ్రామ వ్యవసాయ సహాయకుల సంక్షేమ సంఘం(వీఏఏ) సభ్యులు శనివారం అనంతపురంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆర్‌బీకేల్లో పని చేస్తున్న సహాయకుల బదిలీల అంశాన్ని, ఏరియా రేషనలైజేషన్, ప్రమోషన్ ఛానల్ తదితర అంశాలపై విన్నవించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కౌశిక్, జిల్లా అధ్యక్షుడు అంజిబాబునాయక్, జనరల్ సెక్రటరీ త్రినాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు రఘు తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటల పరిశోధనా కేంద్రం మంజూరు చేయండి

పుట్టపర్తి: జిల్లాకు పండ్లతోటల పరిశోధనా కేంద్రాన్ని మంజూరు చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని కోరారు. శనివారం అనంతపురంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు.

మేరసాలల్లో జొన్న, సజ్జ వేయాలి


అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

తాడిమర్రి: వేరుశనగ పంట మేర సాలల్లో సజ్జ, జొన్న పంటలను సాగు చేస్తే చీడ, పీడలు సోకకుండా నివారించుకోవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణయ్య రైతులకు సూచించారు. మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో రైతు రామచంద్రారెడ్డి పొలంలో ఏఓ రమాదేవి అధ్యక్షతన శనివారం జరిగిన పొలంబడి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పంటల సాగులో తీసుకోవాల్సిన సూచనలు, సలహాలను వివరించారు. మేరలో నాలుగు సాళ్లలో సజ్జ, జొన్న విత్తడంతో పక్క పొలాల్లోని పురుగులు పొలంలోకి రాకుండా అడ్డుకుంటాయన్నారు. వేరుశనగ పంటలో ఎర పంటలుగా ఆముదం, అలసంద, బంతి పంటలను సాగు చేయాలన్నారు. దీంతో పురుగులు వాటిని ఆశించి ప్రధాన పంట వేరుశనగకు బెడద తప్పుతుందన్నారు. అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈఓ ఆదినారాయణ, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు కంటి వైద్య పరీక్షలు

పుట్టపర్తి అర్బన్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో శనివారం పుట్టపర్తి మండలం జగరాజుపల్లి వద్ద ఉన్న మంగళకర ఎడ్యుకేషన్ ట్రస్ట్‌లోని చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆర్గనైజర్ విశ్వనాథ్ మాట్లాడుతూ 156 మందికి పరీక్షలు నిర్వహించి 16 మందికి అద్దాలు, 13 మందిని హయ్యర్ సెంటర్‌కు రెఫర్ చేశామన్నారు. కార్యక్రమంలో మంగళకర మేనేజింగ్ ట్రస్టీ సురేష్‌కుమార్, ప్రిన్సిపాల్ బిందుజా, ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రి ఎండీ రఫిక్, కోఆర్డినేటర్లు రమేష్, టెక్నీషియన్ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మది దోచిన నాటిక


నాటికలో ఓ ఘట్టం

ప్రశాంతి నిలయం: సత్యసాయి జీవన యాత్రను ఆవిష్కరిస్తూ చిన్నారులు నిర్వహించిన నృత్య రూపకం భక్త కోటి మది దోచింది. శనివారం తమిళనాడులోని కాంచీపురానికి చెందిన 1,200 మంది సత్యసాయి భక్తులు పర్తియాత్ర పేరుతో పుట్టపర్తికి చేరుకున్నారు. సాయికుల్వంత్ సభా మందిరంలో సత్యసాయి మహాసమాధి చెంత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బాలవికాస్ చిన్నారులు నృత్య ప్రదర్శన చేపట్టారు. సత్యసాయి జీవిత ప్రయాణంలో సాక్షాత్కరింపజేసిన మహిమాన్విత ఘట్టాలను అత్యద్భుతంగా ప్రదర్శించారు. అంతకుముందు కాంచీపురం జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు కన్నన్ జిల్లా వ్యాప్తంగా సత్యసాయి సేవలను వివరించారు.

టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రశాంతి నిలయం: ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ వైఎస్సార్ టీఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం మడకశిర ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌కు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, పీవీ రమణారెడ్డి వినతి పత్రం అందజేశారు. యాప్‌ల భారం తగ్గించాలన్నారు. ఎంఈఓ-2 పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా నాయకులు మారుతి, ఓంప్రకాష్, హర్షవర్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

ముదిగుబ్బ: కొడవండ్లపల్లిలో శనివారం వీరాంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నల్లచెరువు: ఉప్పార్లపల్లి అంబేడ్కర్ కాలనీలో సమరసతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న రామాలయానికి మండల వైఎస్సార్ సీపీ నాయకురాలు నాగేళ్ల రమాదేవి కమిటీ సభ్యులతో కలసి శనివారం భూమి పూజ నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ రామాలయం నిర్మాణానికి రమాదేవి రూ. లక్ష విరాళంగా అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, సూర్యశేఖర్‌రెడ్డి, రాంకిషోర్‌రెడ్డి, తదితరులున్నారు.

చేపల చెరువు వేలం

ఓడీ చెరువు: మల్లాపల్లి చెరువులో చేపలు పెంచుకునేందుకు శనివారం వేలం పాట నిర్వహించారు. గ్రామ సర్పంచు షేక్ షాజియా మజీద్ అధ్యక్షతన ఈఓఆర్డీ రాజశేఖర్ బహిరంగ వేలం నిర్వహించారు. గోపాల్ అధిక మొత్తంలో రూ.94 వేలకు దక్కించుకున్నట్లు కార్యదర్శి ప్రకాష్ తెలిపారు.

రుణాలు రెన్యూవల్ చేసుకోండి

చెన్నేకొత్తపల్లి: దామాజిపల్లి సొసైటీలో రుణాలు తీసుకున్న రైతులు రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని సహకార సంఘం అధ్యక్షుడు డోలా రామచంద్రా రెడ్డి, సీఈఓ నరసరాం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 15 లోపు రెన్యూవల్ చేసుకునే రైతులకు వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు.

క్లుప్తంగా

అశ్వ వాహనంపై లక్ష్మీవేంకటేశ్వరస్వామి



ధర్మవరం అర్బన్: పట్టణంలోని కొత్తపేట లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో 16వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉత్సవ మూర్తులు సూర్యప్రభ, అశ్వ వాహనాలలో కొలువై పురవీధుల్లో ఊరేగారు. ఉదయం, సాయంత్రం హోమాలు చేసిన అనంతరం స్వామిని ఊరేగించారు. పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

కదిరి టౌన్: క్యాన్సర్ నివారణపై వైద్యులు, సిబ్బంది శనివారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రి నుంచి టవర్‌క్లాక్, మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్, నర్సింగ్ సూపరింటెండెంట్ వల్సాల దేవి, తదితరులు పాల్గొన్నారు.

ఖాద్రీ ఆలయం కిటకిట

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. కదిరి పరిసరాల ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక, చిత్తూరు, కడప జిల్లాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు కంటి వైద్య శిబిరం

ధర్మవరం అర్బన్: ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నామని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాస్, కార్యదర్శి సుంకు సుకుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలుకు చెందిన శ్రీ చక్ర ఆసుపత్రి వారు శిబిరాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకూ సాగే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పార్థసారథినగర్‌లో గుండె వైద్య శిబిరం

పట్టణంలోని పార్థసారథినగర్‌లో ఆదివారం వార్డు కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఎమ్మార్సీ భవనంలో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కందిలో పంట కోత ప్రయోగం

ఎన్పీకుంట: మండలంలోని అరవవాండ్లపల్లి గ్రామ పొలం సర్వే నెంబరు 407, 553లలో రైతులు మౌలాఖాన్, సురేంద్రరెడ్డి పొలాల్లో సాగు చేసిన కంది పంటకు సంబంధించి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఎకరాకు సుమారు ఒక క్వింటాల్ దిగుబడి రావచ్చని అంచనా వేశారు. ఈ ప్రాంతంలో సాధారణ దిగుబడి రెండు క్వింటాళ్ల కంటే తక్కువగా ఉంటుందని వ్యవసాయ అధికారి లోకేశ్వరరెడ్డి తెలిపారు. అనంతరం రైతులకు వ్యవసాయ అధికారులు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డీవైఎస్‌ఓ శివనాయక్, ఏఎస్‌ఓ గంగాద్రి, వీఆర్‌ఓ శకుంతల, వీఏఏ హరినాథ్, రైతులు లక్ష్మినారాయణరెడ్డి, కొండారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంజినప్పకు గౌరవ డాక్టరేట్


గౌరవ డాక్టరేట్ అందుకున్న అంజినప్ప

పుట్టపర్తి అర్బన్: తేనె తెలుగు ఛానల్ సీఈఓ అంజినప్ప శనివారం గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. తెలంగాణలోని ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఆయనకు గౌరవ డాక్టరేట్ అందించి సత్కరించారు. అంజినప్పది పుట్టపర్తి మండలంలో అటవీ గ్రామమైన గంగిరెడ్డిపల్లి. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల్లో కళాకారులను కలిపి తమ ఛానల్ ద్వారా కళారంగానికి సేవ చేయడంతో సత్కారం దక్కిందన్నారు.

విరాళం అందజేత

కదిరి అర్బన్: పట్నం గ్రామంలో ఉన్న పురాతన చెన్నకేశవస్వామి ఆలయానికి కావాల్సిన పెయింటింగ్స్‌కు శనివారం రూ. 80 వేల విరాళాన్ని బెంగుళూరుకు చెందిన వ్యాపారవేత్త సుధాకర్ ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వెంకటరమణ, ఆంజనేయులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్‌ల పంపిణీ

నల్లచెరువు: మండల పరిధిలోని ఉప్పార్లపల్లి మండల పరిషత్ పాఠశాలలో శనివారం వైఎస్సార్ సీపీ నాయకుడు రాంకిషోర్ రెడ్డి, రాణిరెడ్డి దంపతులు 35 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేసారు. ఎంఈఓ తిరుపాల్ నాయక్ వారిని అభినందించారు. పాఠశాల హెడ్ మాస్టర్ ఇర్ఫాన్ బాష, ఉపాధ్యాయుడు ఖలీల్‌రెహ్మాన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో జిల్లా జట్టుకు కాంస్యం


ట్రోఫీతో జిల్లా హాకీ జట్టు

ధర్మవరం: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కాకినాడలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి శాప్ హాకీ లీగ్ అండర్-19 పోటీల్లో జిల్లా జట్టు కాంస్య పతకం సాధించిందని జిల్లా ముఖ్య శిక్షకుడు జగన్నాథ్‌రెడ్డి, జిల్లా హాకీ కోచ్ హుస్సేన్, కార్యదర్శి సూర్యప్రకాష్ తెలిపారు. క్రీడాకారులను అభినందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న కోటి సూర్యప్రకాష్‌బాబు

బత్తలపల్లి: బత్తలపల్లిలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేద్దామని ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో వలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బత్తలపల్లిలో ఈ నెల 8న ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు ఏవైనా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తే వాటి గురించి ఎమ్మెల్యేకు వివరించేలా సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ కోటి సుధ, సర్పంచు అక్కిం కాశమ్మ, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక

ప్రశాంతి నిలయం: ప్రముఖ కార్పొరేట్ సంస్థ టెక్ మహీంద్రా నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో సంస్కృతీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి కొలువులు సాధించారు. శనివారం హైబ్రిడ్ మోడ్‌లో జరిగిన డ్రైవ్‌లో సీఎస్‌ఈ, ఈసీఈ విభాగాలకు చెందిన 50 మంది పాల్గొన్నారు. మూడు దశలలో నిర్వహించిన డ్రైవ్‌లో 9 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి కొలువులకు ఎంపికయ్యారు. వారికి రూ. 4.2 లక్షల వార్షిక ప్యాకేజీ అందివ్వనున్నట్లు టెక్ మహీంద్రా ప్రతినిధి మోహిత్ జైస్వాల్ తెలిపారు. విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సెంథిల్ కుమార్, అకడమిక్ డీన్ డాక్టర్ బాలకోటేశ్వరి కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యర్రగుంటపల్లిలో 'ఫ్యామిలీ ఫిజీషియన్'

నల్లచెరువు: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా తలమర్లవాండ్లపల్లియర్రగుంటపల్లిలో శనివారం వైద్యాధికారి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 42 మంది రోగులకు వైద్యసేవలు అందించారు. బీపీ, షుగర్ రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పీ హరిత, తదితరులుపాల్గొన్నారు.

ఉత్తమ ఎస్‌డీఐగా శీనకు అవార్డు

ధర్మవరం అర్బన్: సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌డీఐ)గా ధర్మవరం ఆర్టీసీ డిపోకు చెందిన సుమో శీనకు ఉత్తమ అవార్డు దక్కింది. హిందూపురంలో శుక్రవారం జరిగిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సుమో శీనకు ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల, డిప్యూటీ సీఎంఈ మోహన్‌కుమార్, హిందూపురం ఆర్టీఓ ఎంపీ రమణలు అవార్డు అందజేశారు. శీనను శనివారం ధర్మవరం ఆర్టీసీ డిపోలోని అధికారులు, ఉద్యోగులు తదితరులు అభినందించారు.

100 కి.మీ వెళ్లి.. పింఛన్ అందించి..

పుట్టపర్తి: బుక్కపట్నం మండల పరిధిలోని గూనిపల్లి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ భూషణకుమార్ తన సొంత ఖర్చులతో 100 కిలోమీటర్ల దూరం వెళ్లి పింఛన్ అందజేశారు. గూనిపల్లికి చెందిన గంగులప్ప కాలు విరిగి అనంతపురంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం భూషణకుమార్ అక్కడికే వెళ్లి పింఛన్ డబ్బు పంపిణీ చేశారు.